# విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులతో ప్రిన్సిపాల్ శ్రీనివాసబాబు తదితరులు

**చేబ్రోలు :** విజయవాడలోని విజయ ఫార్మసీ కళాశాలలో ఎలిప్సికాన్-2017 పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసబాబు మాట్లాడుతూ ఎలిప్సికాన్ -2017లో ఓరల్ ప్రజెంటేషన్‌లో షేక్ ఆయేషా అమీన్, కె.తేజస్వి, ఎ.శ్రీవిద్య ప్రథమ బహుమతి, పోస్టర్ ప్రజెంటేషన్‌లో షేక్ గౌస్‌పీర్, షేక్ సుమయనసీన్, ఎం.మాధవి, కె.గీతిక, ఎన్.శ్రీనివాసరావు, ఎస్.సాయిమాధురి, బి.తేజస్వి ప్రథమ స్థానంలో నిలిచినట్టు తెలిపారు. సీహెచ్ చిన్నికృష్ణ, డి.కిరణ్మయి ద్వితీయ బహుమతి సాధించారని వివరించారు. డ్యాన్స్ పోటీల్లో టి.మౌనిక సూర్య, కె.వెంకట పూజిత, ఆర్.సంధ్యా జ్యోతి, ఎన్.షర్మిల, ఎన్.నవీన, ప్రవళ్లిక, పి.సుస్మిత, వి.శివాని, మావి, పృథ్వీసాయి, బి.శైలేష్‌కుమార్, కె.సురేష్ బహుమతులు సాధించినట్టు తెలిపారు.

SAKSHI - 1-04-17

# జాతీయస్థాయి పోటీల్లో విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు

**పొన్నూరు(వడ్లమూడి), న్యూస్‌టుడే:** ఇటీవల విజయవాడలోని విజయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ ఫర్ ఉమెన్ కళాశాలలో ఎలిప్సికాన్ -2017 పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో తమ విద్యార్థులు విశేష ప్రతిభ చూపి పలు బహుమతులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు శుక్రవారం వెల్లడించారు. ఆయా అంశాల్లో సత్తా చాటిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, తదితరులు అభినందించారు.

EENADU- 1-04-17